R. No. M. 3152.

12 పేజీలు అర్ధణా

ప్రతి గ్రామము పత్రికల్లో నిండాలె. ప్రతిజ్ఞ కృషి వరుడు చదువు కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నంపెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను- —రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

| సంపుటము 8 | శుక్రవారము 16—7—37 | సంచిక 29 |
| --- | --- | --- |

మద్రాసు, బొంబాయి, ఒరిస్సా, బీహారు, సంయుక్తపరగణాలు, మధ్యపరగణాలు, ఆరు రాష్ట్రాల్లో

# కాంగ్రెసు మంత్రివర్గములు నియమింపబడెను.

## నడమంత్రపు మంత్రులు రాజీనామా లిచ్చిరి.

అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహక కమిటీ వారు యీనెల 5,6,7 తేదులలో వార్ధాలో జరిగిన సమావేశంలో కాంగ్రెసునకు మెజారిటీవచ్చిన ఆరురాష్ట్రములు, మద్రాసు, ఒరిస్సా, బీహారు, మధ్యపరగణాలు, సంయుక్తపరగణాలు; బొంబాయి రాష్ట్రములలో మంత్రిపదవులను స్వీకరింపవచ్చునని తీర్మానించిన తరువాత గవర్నరులచే తాత్కాలికముగ నియమింపబడిన మంత్రివర్గములు రాజీనామా యొసంగెను. గవర్నరులు కాంగ్రెసు నాయకులను మరల ఆహ్వానించి మంత్రివర్గములను యేర్పాటు చేయగోరిరి. ఈ ఆహ్వానములను కాంగ్రెసునాయకులు అంగీకరించి మంత్రిపదవులను స్వీకరించిరి. కాంగ్రెసు నాయకులు ఆయా రాష్ట్రములలో సూచించిన మంత్రులను గవర్నరులు అంగీకరించిరి.

## మద్రాసు

మద్రాసురాష్ట్ర శాసనసభల కాంగ్రెసుపక్ష సభ్యుల సమావేశము 12 తేది మద్రాసున కాంగ్రెసుభవనమునజరిగెను. శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు అసెంబ్లీ అధ్యక్షపదవికిని, శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారిని ఉపాధ్యక్షపదవికిని అభ్యర్థులుగ నియమించిరి. కౌన్సిలు (అప్పరుఛేంబరు) అధ్యక్షపదవికి డా. యు. రామారావుగారిని నియమించి, ఉపాధ్యక్షపదవికి యెవరినైనను నియమించు అధికారమును రాజగోపాలాచారిగారి కిచ్చిరి. రాజాజీగారు శ్రీ వెంకటస్వామినాయుడుగారిని నామినేటుచేసిరి.

### రెడ్డినాయుడుగారి మంత్రివర్గ రాజీనామా

మదరాసు గవర్నరుగారు 14 తేది ఉదయం 8 గంటలకు ఉదకమండలమునుండి మద్రాసుకు దిగిరి. తాత్కాలిక మంత్రివర్గ ప్రధానమంత్రి సర్. కె. వి. రెడ్డినాయుడుగారు రాజీనామాను గవర్నరుగారికి స్వయముగ 10-30 గంటలకు అందజేసిరి. అప్పుడు తోడిమంత్రులు కుమారరాజా ముత్తయ్య చెట్టియారు, ఆర్. యం. పాలటు, పి. కలిఫుల్లాసాహెబు, యం. సి. రాజాగారలు రెడ్డినాయుడుగారి వెంటనుండిరి. పన్నెండు గంటలకు పదవీ దాక్షిణ్యములతోపాటు రాజాలకు పోయిరి.

### రాజాజీ గవర్నరును దర్శించుట.

గవర్నరుగారు వీరి రాజీనామాను అంగీకరించి కాంగ్రెసునాయకుడగు సి. రాజగోపాలాచారిగారికి మంత్రివర్గ నియామకమునకై ఆహ్వానము పంపిరి. రాజగోపాలాచారిగారు 12 గంటలమీదట మల్లెపువ్వు మువలె నుండు ఖద్దరు ధోవతి, షర్టు, అంగవస్త్రము ధరించి, త్రివర్ణజాతీయపతాకము ఎగురుచున్న మోటారులో వెళ్లి గవర్నరుగారిని దర్శించి తనమంత్రి వర్గమును తెలిపిరి. 1-30 గంటలకు ప్రభుత్వభవనమునుండి రాజాజీ వెడలెను. సాయంత్రము 6 గంటలకు మరల తన మంత్రులతోకూడా ప్రభుత్వభవనమునకు వెళ్లి రాజభక్తి ప్రమాణమును స్వీకరించిరి.

### సభ్యుల రాజభక్తి ప్రమాణము.

14 తేది సభ్యుల రాజభక్తి ప్రమాణము శాసనసభ సమావేశమువుండే పూర్వపు సెనేటు భవనంలో జరిగింది. అసెంబ్లీసభ్యుల మొత్తం 215 మందిలో 206 మంది వచ్చిరి. 159 మంది కాంగ్రెసుసభ్యులందరు ఖద్దరుటోపీలు ధరించివచ్చిరి. కొందరు తిమఖద్దరుటోపీలకు త్రివర్ణజెండాలనుగూడ లించుకొనిరి. 11 గంటలకు సర్దగా తాత్కాలిక స్పీకరు సర్. వి. యం రైటుగారు రాజభక్తి ప్రమాణమును గైకొని అధ్యక్షస్థాన మాక్రమించిరి. తరువాత సభ్యులు ఒక్కొక్కసారి ఆరేసి మందివంతున వెళ్లి రాజభక్తి ప్రమాణము గైకొనిరి. ఈతతంగము 12-15 గంటలకుపూర్తి కాగా నాటి సభను మరుసటిరోజుకు వాయిదా వేసిరి.

అసెంబ్లీ అధ్యక్ష ఉపాధ్యక్షపదవులకు కాంగ్రెసేతరు లెవరును నామినేషనులు దాఖలు చేయనందున కాంగ్రెసు అభ్యర్థులు బులుసు సాంబమూర్తి, ఆచంట రుక్మిణమ్మగారలు పోటీ లేకనే ఎన్నుకొనబడిరి.


సాంబమూర్తిగారు మామూలు ప్రకారము ధోవతి, అంగవస్త్రము ధరించివచ్చిరి. యస్. ఎస్. వరదాచారి, సర్దార్. ఎ. వేదరత్నం గారలుకూడ సాంబమూర్తిగారివలెనే ధోవతి, అంగవస్త్రములతో హాజరైరి.

### 10 మంత్రులు, వారిపోర్టు ఫోలియోలు, కార్యదర్శులు.

1. సి. రాజగోపాలాచారిగారు.
ప్రధానామాత్యులు-పోలీసు, ఆర్థికశాఖలు; కార్యదర్శి- అయ్యదేవర కాళేశ్వరరావుగారు
2. టి. ప్రకాశంగారు.
ల్యాండు రెవిన్యూ; కార్యదర్శి- తెన్నేటి విశ్వనాథంగారు.
3. డాక్టరు టి.యస్.యస్. రాజన్.
ఆరోగ్యశాఖ; కార్యదర్శి- ఏ.బి. శెట్టిగారు.
4. డాక్టర్. పి. సుబ్బరాయన్.
విద్యా,న్యాయశాఖలు; కార్యదర్శి-వర్కీగారు.
5. యకూబ్ హసన్ సాహెబ్ గారు.
పబ్లిక్ వర్క్సు; కార్యదర్శి కె. ఆర్. కరంత్ గారు.

మిగత 7 వ పేజీ 1 వ కాలంలో చూడుడు.

## కొత్తనాయకుని ఆగమనం - - పాతనాయకుని పలాయనం



(రాజగోపాలాచారిగారి ప్రవేశం)

పదవులకన్య:—రాజాజీ! దయచేయండి, దయచేయండి!! ఎన్నాళ్ల కెన్నాళ్లకు!!!

పాతవారు:— ఓయి బాబో! అసలాయన వచ్చాడోయి.

1 వ పేజీ కొరవ.

6. వి. వి. మునిస్వామిపిళ్లెగారు
వ్యవసాయ, గ్రామ అభివృద్ధిశాఖలు; కార్యదర్శి యస్. యస్. శరీవారిగారు.

7. యస్. రామనాథన్‌గారు
పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్; కార్యదర్శి-మాగంటి బాపినీడుగారు.

8. వి. వి. గిరిగారు
పరిశ్రమలు, కార్మికశాఖ, కార్యదర్శి బయ్యా సూర్యనారాయణ మూర్తిగారు.

9. కె. రామునిమినన్‌గారు
కోర్టులు, జైళ్లు; కార్యదర్శి—ఎ. మహ్మదు యిస్ మాహెబుగారు.

10. బెజవాడ గోపాలు రెడ్డిగారు
స్థానిక పరిపాలన; కార్యదర్శి యం. భక్తవత్సలంగారు.

ఈ పదిమంది మంత్రులలో డాక్టరు. రాజన్ గారు తప్ప మిగతవారందరును అసెంబ్లీ సభ్యులే. రాజన్ గారిని కౌన్సిలుకు (అప్పరు ఛేంబరు) నామినేటుచేసి మంత్రిగా నియమించిరి.

అసెంబ్లీ స్పీకరు, డిప్టీస్పీకరు.
బులుసు సాంబమూర్తిగారు,
శ్రీమతి అచంటరుక్మిణి లక్ష్మీపతిగారు

* * *

"వందేమాతరం", "గాంధీకీజై" అను జయ జయధ్వనులు ప్రతిధ్వనించుచుండ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షస్థాన మాక్రమించిరి.

శ్రీమతి లక్ష్మీశంకర అయ్యర్ గారి జాతీయగీతములతో సభాకార్యక్రమమును ప్రారంభించిరి. ప్రార్థనకాలమున సభ్యులందరు లేచినిలుచుచుండిరి. సాంబమూర్తిగారు తిన మామూలు ధోవతి అంగవస్త్రము, తెల్లని సంచితో మునుపటి వారివలె యేలాటి ఆడంబరము వహించక అధ్యక్షస్థాన మాక్రమించిరి.

16 తేది మరు సమావేశము.

ఆగస్టు 16 తేది మరుసమావేశము జరుగును శాసన సభ్యులకు నెలజీతములను యిచ్చుట కొకబిల్లును ప్రవేశపెట్టెదరట. బడ్జెటుకూడ ప్రవేశపెట్టబడును.

మంత్రులు 9 గంటలకు
ఆఫీసువెళ్లెదరు.

మంత్రులు ప్రతిరోజును 9 గంటలకు ఆఫీసుకు వెళ్లెదరు.

సన్మానపత్రములు స్వీకరించరు.

మంత్రులు తాము వెళ్లిన ప్రదేశములలో సన్మానపత్రములను స్వీకరించరు. ప్రజల యిబ్బందులను నివేదించుటకై వచ్చు రాయబారములను కలుసుకొందురు. ఈ సంబంధమైన నివేదికలను స్వీకరింతురు.

మద్రాసు కౌన్సిలు

అధ్యక్ష ఉపాధ్యక్షులు.

డా॥ యు. రామారావుగారు

కె. వెంకటసామి నాయుడుగారు

ఎన్నికలలో గల్చిన వెంకట్, ప్రభుత్వసామితేసెడు సభ్యులు 8 గురు మొత్తం 54 గురిలో 51 మంది 14 తేది హాజరై రాజభక్తి ప్రమాణ

# పాతమంత్రుల ఉద్వాసనం.



—పి. కేసయ్య.

"కాంగ్రెసువారు పదవుల వ్యామోహానికి రారనే దూహతోనే మేమీ తెలివితక్కువ పని జేశాం— మా అనాలోచితానికి తగిన శాస్తే జరిగింది. ఏం జేస్తాం? మూటా ముల్లెతో యింటిదారి బట్టాలసిందేగా?"

## నెల్లూరు మునిసిపల్ ఎన్నికలు.

టౌను కాంగ్రెసు సంఘమువారి
ప్రకటన

నెల్లూరు మునిసిపల్ సంఘమునకు ఈ 1937 సంవత్సరములో జరుగబోవు ఎన్నికలకు కాంగ్రెసుతరపున అభ్యర్థులను నియమింప నిశ్చయించియున్నారు. దీనికై ఓటర్లు యీక్రిందినిబంధనలను గమనింప కోరుచున్నాము.

1. కాంగ్రెసు తరపున అభ్యర్థిగా నిలువగోరువారు నెల్లూరుటవున్ కాంగ్రెసు సివిక్ బోర్డు అధ్యక్షులకు రు 10-0-0 రుసుముతో 28-7-37 తేదిలోగా దరఖాస్తు పంపుకొనవలెను.

2. ప్రతి దరఖాస్తుదారుడును కాంగ్రెసు ప్రమాణపత్రమును చేవ్రాలుచేసి అర్జీతోడను పంపవలెను. ప్రమాణపత్రములేని అర్జీ ఆలోచింపబడదు.

3. దరఖాస్తు ఫారములును ప్రమాణపత్రిక కాపీలున్ను నెల్లూరు టవున్ కాంగ్రెసు కార్యదర్శి మన్నేపల్లి హనుమంతరావు గారియొద్ద దొరకును.

4. తే 28-7-37 ది తర్వాత వచ్చిన దరఖాస్తులు లెక్కకురావు. సివిక్ బోర్డువారు దరఖాస్తులను పరిశీలించి తాము నిర్ణయించిన అభ్యర్థుల పట్టికను త్వరలో ప్రకటింతురు.

5. ఏకారణముచేతగాని రుసుము వాపసు చేయబడదు.

మన్నేపల్లి హనుమంతరావు,
కార్యదర్శి.

మును స్వీకరించిరి. తాత్కాలికఅధ్యక్షులు ఉస్మాన్ సాహిబుగారు అధ్యక్షత వహించిరి. 15 తేది అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు జరిగెను. కాంగ్రెసుపక్షమున డాక్టరు యు. రామారావుగారిని అధ్యక్షపదవికిని, కె. వెంకటస్వామినాయుడుగారిని ఉపాధ్యక్షపదవికిని కాంగ్రెసు అభ్యర్థులుగ నియమించిరి. ఇతరులెవ్వరు పోటీలేనందున కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేక ఎన్నుకొనబడిరి.

## శాసనసభ్యులకు జీతాలు

మునుపటివలెగాక శాసనసభ్యులకు నెలజీతములు యిచ్చుయేర్పాటుచేయుటకు ఆలోచింపబడుచున్నది. ఈపద్ధతి అమలులోవస్తే శాసనసభ్యులు తూగుతూవుండకుండా వారివారి నియోజకవర్గాల్లో ప్రజావసరాలగురించి పనిచేయాల్సివుంటుంది. ఇందునుగురించి ఆగస్టు 16 తేది సమావేశంలో ఒకబిల్లు ప్రతిపాదింపబడుతుందట.

నెల్లూరుటవున్ కాంగ్రెసుసమావేశము.

టవున్ కాంగ్రెస్ కార్యదర్శిగారికి టవున్ కాంగ్రెస్ సంఘ సామాన్యసభ జరుపగోరి మనవి పంపినవారు, ఈనెల తే 16 ది సమావేశమై సామాన్యసంఘ సభాసమావేశమును కార్యదర్శి కూర్చకపోవుటచేత ఆట్టిసభను తే 18 ది సాయంకాలము 5 గం॥ తామేభూనుకొని, సభ్యులకు ఆహ్వానము పంపుటకు నాకు అధికారము నిచ్చిరి కావ సభ్యులెల్లరు ఆనాటికి జమీన్ రైతు కార్యాలయపు మిద్దెమీద సాయంకాలమునకు రావలయునని కోరుచున్నాను.

కొమండూరు పార్థసారథి
అయ్యంగారు
మనవిదార్ల సమావేశ అధ్యక్షుడు.

భారతీయ చిన్నపరిశ్రమలకు రక్షణ కలిగించుటకు సిమ్లా ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు. ఈ ప్రయత్నములు జపానువారికి భయమెత్తించుచున్నవి.

* * *

పాలస్తీయిను విభజనను గురించి అరబ్బులు జనీవాకు నిరసనపత్రము పంపిరి.

* * *

కొత్తపట్నంలోను మద్దాలు ఆన్నాప్రగడ కామేశ్వరరావుగారి కేసును మదరాసు హైకోర్టు మార్చవలయునని హైకోర్టులో పెట్టిన పిటిషను మనైే యీ పిటిషను తిరస్కరింపబడు. వరకును ఒంగోలు కోర్టులో విచారణ ఆపవలయునని ఉత్తర్వుగావించబడెను.

* * *

## దొంగెవరు?

వి. కే. విశ్వనాథంగారు.

మొల్లకాలమూ
కష్టంజేస్తూ
పొట్టకూటికై
పట్టుకుపోయిన—కర్షకుడా?

వస్త్రకనుటూ
వాస్తవనుటూ
పైసాదానికి
పాపబుసుంకే—వర్తకుడా?

పవలూ రాతిరి
పొలాన యుండీ
పంటలు బాగా
పండించినయా—కర్షకుడా?

శ్రమనుసన కేమీ
చేరగ సీకా
పండిన పంటను
పట్టుకపొయ్యే—పట్టాదారా?

పొట్టకు లేకా
కట్టగ లేకా
కృసించి చస్తూ
కరమున బట్టిన—కర్షకుడా?

బక్కరైతులా
చిక్కిన దేహం
బలిమినిపిండీ
బాధించెడియా—భూపుడా?

కడుపు మండగా
కటిక చీకటిలో
కన్నము త్రవ్వి
కరమున బట్టిన—కడుబీదా?

కోటలు గలిగీ
కోటులు గలిగీ
పేదదేశమున్
పెకలించెడియా—రారాజా?

18 తేది కోవూరుతాలూకా కాంగ్రెసుకమిటి ఎన్నికలు జరిగెను. వేమారెడ్డి పట్టాభిరామిరెడ్డి గారధ్యక్షులుగను, అల్లూరు రంగయ్య గారు ప్రధాన కార్యదర్శిగ ఎన్నుకొనబడిరి.

బీహారు కాంగ్రెసు మంత్రివర్గం

బీహారు కాంగ్రెసు నాయకులు మంత్రులపేర్లను గవర్నరు గారికి 19,20 తేదులలో తెలిపెదరట.

జాతీయపతాకము ఎగురవేయుట

కాంగ్రెసు మంత్రులు మంత్రిపదవులను స్వీకరించు సదయమున 14 తేది గాన్ఫ్రిమండెటా కాంగ్రెసుజండా ఎగురవేయబడి సభను గావించబడెను.

* * *

జిల్లాబోర్డు మునిసిపల్ ఎన్నికలలో రంగుపెట్టెల ప్రవేశపెట్టెదరట.

విద్యాశాఖ శాఖామంత్రి డాక్టరు సుబ్బరాయన్ గారు ఇంగ్లాండునుండి విమానంలో రానున్నారట.

## వివిధవార్తలు.

బొంబాయిరాష్ట్ర ప్రభుత్వప్రకృతము శాఖకు కల్లునిషేధమునకై సంభవించు నష్టమునెచ్చు దుండు టలే యీలాగను మరొకన్ని కల్లుకు కాణముల నందుటకై యేర్పాట్లు జరుగుచున్నవని పాలీక్ పత్రిక వ్రాయుచున్నది.

సంయుక్త రాష్ట్రములందలి యీనాటి రైతుల కృషిపరిపాలనలో పోలీసులు కలుగని కష్టములు శీఘ్రలో పరిష్కరించుమని బొంబాయి క్రైమ్సు పత్రిక వెల్లడించెను.

బరోడా సంస్థానములో వరదలవలన విపరీత నష్టముకలిగి గ్రామములు ద్వీపములమాదిరి మారెను.

బెజవాడలో దొంగనాణెములు చేయుచున్నారని రామవరప్పాడు కంపాలి గుడివాడ వెంకటసుబ్బారావు, యలమర్రు కాపురస్తుడు మల్లావారి వెంకట్రాయులు ఆనేకులగారలను పోలీసువారు అరెస్టుచేసిరి.

కామ్పూరులో రైల్వేస్టేషనుకు జవహరిలాలునకు స్వాగత మొసగవచ్చినవారలు జయధ్వనులు చేయగా పోలీసుసబ్ యిన్‌స్పెక్టరు కామ్పూరు కాంగ్రెసువాయకుడైన పండిత బాలకృష్ణశర్మ గారిని అరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లిరి. ఈవిషయము జవహరిలాలునకు తెలిసి వెళ్లి "ఇంక్విలాబ్ జిందబాద్" అని కేకలువేసి అరెస్టు కానోరిరి. శర్మగారు సెక్యూరిటీ యివ్వనిరాకరించెను. తర్వాత ఆయన విడుదల చేయబడెను.

కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరింపవలెనని తీర్మానింపబడినందులకు బొబ్బిలి రాజాగారి అధ్యక్షతన జరిగిన జస్టిసుపార్టీవారు ఆమోదమును వెలిబుచ్చిరి.

ఏలూరులోను ఏలూరుకు 5 మైళ్ల దూరములోనున్నట్టైనను, అల్లూరు శీతారామరాజు జన్మదినోత్సవ సందర్భమున సభలు ఊరేగింపులు జరుపరాదనియు, జీన్నూరు, చించినాడ, పాలమూరు నిల్లూరు, వెంప, ఇరిదనరకు గ్రామములలో ప్రజలు జన్మదినోత్సవము చేయరాదనియు 144 సెక్షను ప్రయోగింపబడెను.

బెజవాడ మునిసిపల్ ఎన్నికలలో అన్నివార్డులకు కాంగ్రెసుపక్షమున అభ్యర్థులను నిలుపుటకు బెజవాడ టౌను కాంగ్రెసుకమిటీ నిశ్చయించెను.

ఒంగోలుకు 2 మైళ్ల దూరములో వుండు చెరువు కొమ్ముపాలెంలో ఒకయింట్లో అత్తగారి పోరు భరింపజాలక ముగ్గురు కోడళ్లు ఒకేమారు ఒకేబావిలోపడి చనిపోయిరట.

జూలై 11 తేది తణుకుతాలూకా పాలమూరులో శీతారామరాజు జన్మదినోత్సవమును జరుపుటకు పోవుచుండిన నలుగురు అరెస్టుచేయబడిరి.

బెంగాలు ప్రభుత్వము గ్రామసౌభాగ్యమునకుగాను 18 లక్షల రూపాయలు ఇండియా ప్రభుత్వము మంజూరుచేసెను. ఈద్రవ్యము గ్రామములు బాగుచేయుటకుగాను 8 యేండ్లు వ్యయపరచెదరు. 10 జిల్లాలలో ఆబోతులను పెట్టి పశుజాతిలో మంచిరకములను తయారుచేయుచున్నారు. 100 మంచి ఆబోతులను 10 జిల్లాల ముఖ్యస్థలములకు పంపిరి.

సంయుక్త నియోజకవర్గములద్వారా జిల్లాబోర్డు ఎన్నికలను జరుపవలెనని జిల్లాబోర్డుల శాసనముల సవరణబిల్లును కాంగ్రెసుపార్టీవారు తెచ్చెదరని తెలియుచున్నది.

రాజకీయ నిర్బంధితుల విడుదలను గురించి 28 తేదీ ఢిల్లీలో అసెంబ్లీ భవనముముందు ఆందోళన గావించుటకు లాహోరు కాంగ్రెసువాదులు వెళ్లనున్నారు.

మధుర మునిసిపాలిటివారు హ్యాండెంజర్లకు గుడిసెలను మునిసిపాలిటి ద్రవ్యమునుండి కట్టియిచ్చుటకు తీర్మానించిరి.

లాహోరుజిల్లాలో 11 పోలీసు స్థానములకు 2000 దరఖాస్తులు వచ్చెను. ఈదరఖాస్తుదార్లలో అధికసంఖ్యాకులు మెట్రిక్యులేట్లు, అందరు గ్రాడ్యుయేట్లునట.

బోస్టన్ నివాసి, జాన్ అండర్సన్ అనేఅతను జీవితంలో విసుగెత్తిపోయి 300 పౌనులకు అమ్ముడుపోయి ఎవరిదగ్గరైనా సేవకుడుగా అమ్ముడుపోతానన్నాడట.

ఢిల్లీ అసెంబ్లీస్థానానికి కొమ్మారెడ్డి సత్యనారాయణగారిని త్రోసివేయుటలో టి. ప్రకాశంగారి చర్యపట్ల నిరసనమును తెల్పుచు డా. మల్లావారి రంగయ్యగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చిరి.

టోకియోలో ఒకడు 8వ యేట విద్యప్రారంభించి 84 వ యేట పట్టభద్రుడైనాడట.

బీహారు రాష్ట్రరాజకీయసభలో జమీందారీలు రద్దుకావలెనని కరాచీ ప్రాతిపదికపాఠ్యాలలో నొకటిగా నుండవలెనని కోరుచు ఒకతీర్మానము గావించబడెను.

## ట్రంకు హత్యా కేసు.

ట్రంకు మర్డరు కేసులో ఒరిస్సాప్రభుత్వ అడ్వకేటు జనరలుగారు ప్రాసిక్యూషనుపక్షమున కేసు నడిపెదరట.

### ఉత్తర నెల్లూరు జిల్లాబోర్డు.

ఉత్తర నెల్లూరుజిల్లాబోర్డు సమావేశము యీ నెల 24 తేది జరుగును.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No 893 of 34.

ఆదూరు వెంకటస్వామిగుప్త ... వాది.

ఎదిరి.

1. గాదుటూరు వెంకటస్వామి నాయుడు
2. ఆ. వెంకటరమణయ్య

} ప్రతివాదులు.

కొరిమెర్ల గ్రామం, ఆత్మకూరు తాలూకా ప్రతివాదులకు తెలియచేయునది యేమనగా:—

మీకు తెలుసునోటీసులు జారీకానందున సబ్‌స్టిట్యూట్ సర్వీసుద్వారా జారీచేయించుకోమని వుత్తర్వుచేస్తూ 26—7—37 తేదికి వాయిదా వేసియున్నది. యిందుకు మీమీల ఆక్షేపణలను వాయిదానాడు పగలు 10 గంటలకు యీకోర్టువారి ఎదుట తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానంకాబడునని యిందుమూలముగా తెలుపడమయినది.

పి. ముత్యాలరాజు బి. ఎ.
వాదిప్లీడరు, నెల్లూరు.


Complimentary Tickets are entirly Suspended for this Picture.



20-7-37 Tuesday.

Man's injustice to Woman
Brings revolting revenge from her.
*See this in*
**Prabhat's Immortal Achievement**

# Amarjyoti

*Featuring*
Mrs Durgabai Khote, Shanta Apte, Vasanti, Chandra Mohan
Narayana Kale, Nandrekar, Karunadevi
Kulkarini Gajendra etc.

This is the only Indian Picture which was sent for
International Exhibition at Venice in 1936

20-7-37 మంగళవారం మొదలు

యీఫిలిముకు కాంప్లిమెంటరీ టిక్కెట్లు ఎంతమాత్రము చెల్లబడవు.

ఒకపురుషుడు యొక స్త్రీకి చేసిన అన్యాయమునకు ఆమె సాహసించి యెట్లు పగ సాధించ బ్రయత్నించునో

ప్రభాత్‌వారి నూతనటాకీ వజ్రము
**అమర్ జ్యోతి**
నెల్లూరు క్రొత్త హాలులో చూడగలరు

పాత్రధారులు:— దుర్గాబాయిఖోటె, శాంత ఆప్టే, వసంతి, చంద్రమోహన్, నారాయణకేల్, నంద్రేకర్, కరుణాదేవి, కుల్‌కరణి, మొదలగువారు.

1936 సంవత్సరం వెన్నిస్‌నగరమునందు జరిగిన ఇంటర్ నేషనల్ ఎగ్జిబిషన్‌కు పంపిన హిందూదేశపుటాకీ ఇదిఒక్కటే! ప్రతిపట్టణములోను వేలకు వేలరూపాయలు ప్రదర్శనమునను ఆదాయము తెచ్చుచున్నది యీటాకీవజ్రమే! మొదలు 20 తేదీ యని తెలుసుకొని మీడైరీలో ఆ దినమున చేయవలసిన ముఖ్యపనులలో యిదిఒకటిగా వ్రాసుకొనుడు!

## కాంగ్రెసు అధ్యక్షుని మూడు తాకీదులు.

రాష్ట్రీయ కాంగ్రెసు సంఘములకు కాంగ్రెసు అధ్యక్షుడు జవాహరలాలు గారు మూడు తాకీదులను యీవారమున పంపెను.

మొదటి తాకీదునందు రాష్ట్రీయసంఘములను, కాంగ్రెసుకాన్స్టిట్యూషను కలసి మెలసి దేశాభిప్రాయమునకనుగుణముగ కలుసుకొన్నచో, వర్కింగు కమిటీకి చెందిన పార్లమెంటరీ ఉపసంఘసలహాలను గైకొనుచు వ్యవహరించవలెనని తెలిపెను.

రెండవ తాకీదునందు కార్మికకర్షకసంఘములకును రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములకును సన్నిహితసంబంధము వృద్ధిపొందవలెననిరి. ఈసన్నిహితసంబంధము యీక్రిందివిధముగా వుండవలెననిరి.

"నిజమైన కర్షక సంఘములున్నచోట్ల అట్టి సంఘములతో కలసిపనిచేయవలెను. కర్షకుల తమస్వల కష్టనిష్ఠూరములను తొలగించుకొనుటకు వారు సంఘములుగా యేర్పడుటకు వారికి నిస్సంశయమైన హక్కు స్వాతంత్ర్యములు కలవు. కనుక, అట్టి కర్షకసంఘ ప్రతిష్ఠాపనకు మనము ఆక్షేపించ కూడదు.

కాని అటువంటి సంఘములేవైనను రాజకీయ రంగమందు ప్రజాకీయ ప్రతికూలముగా పనిచేయుచుండినచోట్ల అట్టిసంఘములకు మనము తోడ్పడరాదు. కర్షకసంఘములోను ఏవైనను కాంగ్రెసు పక్ష ప్రతికూలురకు వ్యవహారరంగములుగా నున్నచోట్ల అట్టి కర్షక సంఘములతో మన కెట్టి సంబంధమును ఉండుటకు వీలులేదు.

కర్షకసంఘములకు మనము సహకారులమై పనిచేయుచుండినను గ్రామాలలోని మన కాంగ్రెసు ఉద్యమమంతయును సాధ్యమైనంతవరకును కర్షకోద్యమముగానే పనిచేయునట్లు చూచుచుండవలెను. ఈవిధంగా మనకు ఉద్యమప్రచారము దినదినాభివృద్ధి చెందుచుండినచో తప్ప కర్షకులతో మనకు సంపర్కము, సాహచర్యము లేకుండ పోవును. కనుక ప్రతి కాంగ్రెసువాదియును యీ విషయమును తప్పక జ్ఞప్తియందుంచుకొని అప్రకారముగా పనిచేయవలెను."

మూడవతాకీదునందు జాతీయపతాకమునకు పోటీగా ఎర్రజండాగాని, మరేయితర జండాగాని ప్రతిష్ఠింపబడరాదు, గౌరవింపబడరాదు. భారతజాతీయ స్వాతంత్ర్యమునకు ప్రజాసామాన్యముయొక్క రాజకీయ సాంఘిక స్వాతంత్ర్యమునకు జాతీయపతాకమే చిహ్నమై వుండవలెను.

## యం. యన్. రాయ్. గారి విశాఖపట్నంజిల్లా సంచారము.

దేశీయ మహానాయకుడైన యం. యన్. రాయ్. గారు ఆగస్టు మొదటివారములో విశాఖపట్నంజిల్లాలో సంచారము గావింతురని తెలియుచున్నది. గాన జిల్లాలోగల వివిధతాలూకాలవారు విడివిగా కానుకలను సమర్పించుకోనదలచువారు సంచారకార్యక్రమము నిర్ణయించుకొనుటకు [illegible] గోరగలందులకు ప్రార్థన.

యస్. నరసింహామూర్తి
ప్రధానకార్యదర్శి.
దక్షిణవిశాఖపట్నంజిల్లా
రైతుసంఘం—కొర్లాం.

## పెండ్లి కట్నము.

—:o:—

మహిమలూరు రు 5

మహిమలూరు గ్రామవాస్తవ్యులు చాకాటి నారసింహారెడ్డిగారి పుత్రిక చి॥ సౌ॥ సువర్చలమ్మను, కోవూరుతాలూకా పాటూరు గ్రామ వాస్తవ్యులు పొన్నపోలు బలరామిరెడ్డిగారి సోదరుడు శంకరరెడ్డిగారి జ్యేష్ఠకుమారుడు చి॥ వెంకురెడ్డికి యిచ్చి 30-6-37 తేదిన కళ్యాణాతి కృపామందు వివాహము జరిగినది.

ఏతత్ వివాహసందర్భమున కన్యాదాత చాకాటి నారసింహారెడ్డిగారు "జమీన్ రైతు"కు రు 5 లు వివాహకట్నము సమర్పించినందులకు సదా కృతజ్ఞులము.

—జమీన్ రైతు పత్రికాధికారి.

## నెల్లూరుజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ తీర్మానాలు.

12—7—37 తేది నెల్లూరుజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సమావేశమై ఈక్రింది తీర్మానములు ఏకగ్రీవముగా అంగీకరించిరి.

(1) రైతుసంఘములో మెంబర్లను చేర్పించుటకు యీక్రిందివారు ఒక్కొక్క తాలూకాకు బాధ్యతతీసుకొని, పార్టీమెంబర్లయొక్క ఇతరులయొక్క సహాయములో రెండుమాసములలో విరివిగా మెంబర్లను చేర్పించి, పార్టీకి రిపోర్టు యివ్వవలసినదిగా తీర్మానించుచు, యాక్టివు మెంబర్లందరిని తప్పక సహాయపడకోరుచున్నాము.

(1) నెల్లూరుతాలూకా- శ్రీ దువ్వూరు బలరామిరెడ్డిగారు. (2) కోవూరుతాలూకా- గాదిరాజు కాలయ్యగారు, (3) కందుకూరు డివిజన్- శ్రీ వల్లూరు వెంకటశేషయ్యగారు, (4) కావలి తాలూకా- శ్రీ నాకలపాటి శంకరయ్యగారు.

(2) తాలూకా కాంగ్రెసు సోషలిస్టుపార్టీలను ఏర్పాటుచేయుటకు యీక్రిందివారిని కన్వీనర్లుగా ఏర్పాటు చేయడమైనది.

(1) నెల్లూరుతాలూకా- మన్నేపల్లి హనుమంతరావు, (2) కోవూరుతాలూకా నాకలపాటి- శంకరయ్య.

(3) కోవూరుతాలూకా కాంగ్రెసు సంఘ ఎన్నికలలో పార్టీసభ్యులను నియమించుటకు ఈ క్రింది ఉపసంఘమువారికి అధికార మొసగడమైనది.

(1) బసవ్యారెడ్డి శంకరయ్య (2) వెల్లూరు వెంకటశేషయ్య (3) వి. వెం. రమణయ్య.

(4) నెల్లూరుటౌను కాంగ్రెసు మునిసిపల్ ఎన్నికలలో పార్టీమెంబర్లందరు తగువైన సహాయము చేయవలయును.

(5) ఆలిండియా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ వర్కింగుకమిటీ మెంబరైన సజ్జాద్ జహీర్, యూసఫ్ మెహరాలీ, బెంగాలుకాంగ్రెసు కమిటీ కార్యదర్శిగార్లను అరెస్టుచేసిన ప్రభుత్వ నిర్బంధచర్యలకు అసమ్మతి తెల్పుతూ వెంటనే రానున్న కాంగ్రెసుమంత్రులను, శాసనసభా మెంబర్లను రాజకీయఖైదీల విడుదలకు తీవ్రకృషి చేయవలసినదిగా కోరుచున్నారు.

బి. శంకరయ్య,
ప్రధానకార్యదర్శి.

నకలు మందుల చూచి మోసపోకుడు:
40 సం॥లుగా ప్రఖ్యాతిచెందినది. కేవలము [illegible]

# అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.





తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారద్రోలును, పోట్ల పోగొట్టును, బెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

## నెలూరు పర్మనెంటు ఫండు, లిమిటెడ్.

యీఫండులో ఒక సంవత్సరము ఫర్మెనెంటు డిపాజిట్లు రు, 100/-లకు సంవత్సరం 1 కి రు. 4—0—0 లు వడ్డీ యిచ్చేమరల్పైన తీసుకొనెదరు. యితర వివరములు ఫండు ఆఫీసులో ఆఫీసువేళలలో తెలుసుకొనవచ్చును.

బి. ఆదిశేషయ్య,
సెక్రటరి.



## నమ్మకమైన నగల వర్తకులు
## గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడు. విలువగల కమలములో నగలు తయారుచేసియివ్వబడు.

## సమస్త గ్రంథములు

సంస్కృతము (నాగరి, తెలుగు)
ఆంధ్రము-హిందీ-ఇంగ్లీషు
భాషలలోను,

కాలేజి స్కూలు టెక్స్టుబుక్కులును,
అన్నివిధములైన స్టేషనరీ వస్తువులును,
చౌకధరలకు మాయొద్ద దొరకును.

—విద్యార్థులకు మంచి అవకాశము.

## నాథం & మూర్తి

బుక్ సెల్లర్సు ట్రంకురోడ్డు,
నెల్లూరు.

# జమీన్ రైతు

## రైతు దండు

### తూ. గో. జిల్లా రైతుసంఘ ప్రకటన.

ఈనెల 3 వ తేదీన ఇచ్ఛాపురమునుండి ఆంధ్ర రాష్ట్రరైతు సంఘమువారి ఆధ్వర్యమున కాలినడకను రైతురక్షణయాత్ర బయలుదేరినది. వీరురమారు 1500 మైళ్లు కాలినడకను ప్రయాణము చేయవలసియున్నది కనుక ప్రతిగ్రామానికి రాకడము అసాధ్యము. ముఖ్యంగా మార్గంలో తగిలే గ్రామాలకే రాగలిగెదరు. ఆగ్రామాలకు దగ్గరనున్న ఆప్రాంతముల రైతులు వ్యవసాయకూలీలు స్వయంగా వారిని కలుసుకొనిరావా, మహాజర్లమూల మున్నగు తమఅవసరాలను, కష్టములను తెలుపుకోవాలి. ఈలోపున జిల్లాలో ప్రతిగ్రామమందును విరివిగా రైతుసభ్యులచేర్పియు రైతుసంఘములు స్థాపించియు తద్వారా రక్షణయాత్రవారు మదరాసులో ప్రభుత్వంతో ఆందోళనచేసే సమయంలో ఇచట గ్రామాల్లోకూడ రైతులు వ్యవసాయకూలీలు సభలు జరిపి తీవ్రమైన ఆందోళన జరిపినగాని లాభముండదు.

రైతురక్షణయాత్రవారు తూర్పుగోదావరిజిల్లాకు యీనెల 20 తేదీ ప్రాంతమున వచ్చెదరు. ఈ క్రింది గ్రామాల మీదుగా వెళ్లెదరు. 1 తుని, 2 అన్నవరము, 3 గొల్లప్రోలు, 4 పిఠాపురం, 5 కిర్లంపూడి, 6 పావర్లకోట, 7 పెదపూడి, 8 బిక్కవోలు, 9 రాయవరం, 10 నర్సారావుపేట, 11 వెళ్ళంగి, 12 ద్రాక్షారామ, 13 గంగవరం, 14 ముక్తేశ్వరం, 15 అమలాపురం, 16 బోడసకుర్రు, 17 నగరం, 18 మాకేపల్లి, 19 రాజోలు, 20 అంతర్వేదిపాలెం.

పెన్మెత్స సూర్యనారాయణ
ఆర్గనైజింగ్ సెక్రటరి.

* * *

### బెజవాడ తాలూకా రైతుసంఘం.

పై సంఘమువారు 6 తేదీన సమావేశమై ఆంధ్ర రైతురక్షణయాత్ర బెజవాడ తాలూకాలో సంచారముచేయునపుడు తప్పిరిచారమునకు రైతులందరు తోడ్పడి రైతుసభలను జరిపి రైతుల కోర్కెలను ప్రకటించవలెనని కోరుచు తీర్మానము గావించిరి. రైతుసంఘాలులేని గ్రామాలలో సంఘములు పెట్టాలనికోరిరి.

* * *

### దక్షిణవిశాఖ పట్టణజిల్లా రైతుసంఘ ప్రకటన.

దక్షిణవిశాఖపట్నం జిల్లా రైతుసంఘయాజమాన్యమున బొబ్బిలితాలూకా తెర్లాం గ్రామమునుండి జిల్లారైతుదండు బయలుదేరి పెరుమాళి, రాజ్యాం, పాగిర, శిగడాం, పొందూరు, లోలుగు, చిలకలపాలెం, ఎచ్చెర్లగ్రామములమీదుగా శ్రీకాకుళం, కాలినడకను చేరుచున్నారు. వీరు ఆంధ్రరాష్ట్రదండుతో కలసి మదరాసువరకు యాత్రసాగించెదరు.

### రైతుదండు కార్యక్రమము.

18 తేది ఉ॥ 10 గంటలకు విశాఖపట్నం చేరుట.
సా॥ 7 గ॥ బహిరంగసభ,
19 తేది ఉ॥ 10 గాజువాక
సా॥ 6 అగనంపూడి, రాత్రివిశ్రాంతి
20 తేది ఉ॥ 10 గ॥ అనకాపల్లి
సా॥ 6 గ॥ బయ్యవరం, రాత్రి విశ్రాంతి.
21 తేది ఉ॥ 10 గ॥ తాళ్లపాలెం.
సా॥ 6 గ॥ నరసింగపల్లి, రాత్రి విశ్రాంతి.
22 తేది ఉ॥ 10 గ॥ రేగుపాలెం
సా॥ 6 గ॥ నక్కపల్లి, రాత్రి విశ్రాంతి.
23 తేది ఉ॥ ఉద్దండపురం.
సా॥ 6 గ॥ తుని, రాత్రి విశ్రాంతి.

యర్. నరసింహమూర్తి,
ప్రధానకార్యదర్శి.

* * *

### పర్లాకిమిడి ఎస్టేటు రైతుసభ.

7 తేది రైతుదండు మెళియాపుట్టి చేరెను. పర్లాకిమిడి ఎస్టేటు రైతుల కాన్ఫరెన్సు రైతుదండు నాయకుడగు కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి గారి అధ్యక్షతను జరిగెను. వేయిమందికిపైగా రైతులుసమావేశమైరి. గవర్నమెంటు ప్రదేశములలో రిసెటిల్ మెంటు పనులు ఆపుదలచేయబడగా ఎస్టేట్లలో నిలుపుదల గావించ బడకుండుట విచారకరమని పుల్లెలశ్యామసుందరరావుగారు వుపన్యసించిరి. పర్లాకిమిడి ఎస్టేటు, ఇతర జమీందారీలలో రీసెటిల్ మెంటు పనులు ఆపివేయవలెనని తీర్మానము గావించబడెను.

* * *

### కృష్ణజిల్లా రైతుసంఘ ప్రకటన.

రైతుయాత్రవారు రైతు క్షేమమునకు వినియోగించుటకు "పైసాఫండు" అనుపేర నొకనిధి చేర్పరచి ధనము ప్రోగుచేయుచున్నారు. అందుకు రైతులంతా శక్తికొలది విరాళములివ్వాలి. ఇచ్చిన ప్రతిపైసా తమబాగుకే ఉపయోగపడుచుండని రైతులు తెలుసుకోవాలి. కృష్ణజిల్లాలో యీ యాత్రజరుగునపుడు రైతుసభలను జరిపి, రైతుల కోర్కెలను ప్రకటించవలెను.

రైతుదండు మనజిల్లాకు వచ్చుసరికి ఊడ్పులును, మెట్టపైరులజేయుటయూగూడ పూర్తియగును. కాన రైతులెల్లరూ తండోపతండములుగా రైతుదండులోచేరి జిల్లాలో నొక్కుమ్మడి రైతునాద మొనర్చెదరుగాక.

సుంకర సూర్యనారాయణ,
ప్రధానకార్యదర్శి.

---


మీ అదృష్టము చూచుకొనుడు! లాభము పొందుడు!!

ఐరిషు ప్రీస్టేటు హాస్పిటాల్స్ స్వీప్ స్టేక్ టిక్కట్లు

డి సిసర్ విచ్

ఏర్ మెయిల్ పోస్టునందుపంపుఆఖరురోజు 17-9.37

| | | |
|---|---|---|
| మొదటి ప్రైజు | పౌనులు | 30,000 |
| రెండవ ,, | ,, | 15,000 |
| మూడవ ,, | ,, | 10,000 |

మరియు 100 పౌనులవంతున 100 రొక్క ప్రైజులు.

టిక్కట్టు 1 కి వెలరు 6-12 0

వలయువారు రు 6-14-0 మనియార్డరు చేసి పేరును అడ్రసును వివరముగా వ్రాయవలయును. స్వీపు వివరములన్నియు టిక్కటునందే వివరించియుండును.

ఈ టిక్కట్లు దొరకుచోటు:—

జయరత్నం అండ్ కంపెని,
గోవా లాటరీ యేజంట్సు,
311 మైనాబజారు రోడ్డు, మద్రాసు.


## వింతలు

నారకిప్రక్క ఫుకాపాటి స్టేషనునకు 3 ఫర్లాంగులదూరమున ఒకఈతచెట్టు కలదు. సుమారు 15 అడుగులు ఎత్తు కలది. ఆవృక్షము 20 దినములుగా ప్రతిదినము పగలు పండ్రెండుగంటలనుండి క్రమముగా భూమినుండి నిట్టనిలువుగా నిలచి రాత్రి 12 గంటలనుండి క్రమముగా భూమట్టమునకు పరుండును. ప్రేక్షకులసంఖ్యాకులు అహోరాత్రములు నిద్రమైనను మాని వీక్షించిపోవుచున్నారు.

* * *

వాంకూవరు ఆసుపత్రిలో ఇకముందు పుట్టబోవు శిశువులపేర్లు వారి వారి వీపులపై తప్పాంకితము చేసెదరట. పొరపాటున వివిధతల్లుల బిడ్డలు మారిపోకుండుటకై యిటుల చేయబడును.

* * *

ప్రేగు ఆసుపత్రిలో ఒకరోగి దేహము క్రమేణ రాయివలె మారుచున్నదట. 1913 సం॥న కీళ్లనొప్పి ప్రారంభించి క్రమేణ అన్నిఅవయవములు రాయివలె మారెనట.

* * *

కెనడాయందలి న్యూబ్రన్సువిక్కున రేడియోద్వారా వివాహము నిర్ణయించుకొని వివాహమాడిరి. 18 నెలలుగ యీ భార్యాభర్తలు రేడియోద్వారా సంభాషించుచు ఒకరినొకరు చూచుకొనకనే పెండ్లియాడిరి.

* * *

చెంగల్ పట్టులో సింగపెరుమాళ్ కోయిల్ లో డి. శ్రీనివాసన్ అను 27 యేండ్ల నిరుద్యోగ పట్టభద్రునికి యింటి ద్వారబంధము కూలము నెత్తికి తగిలి ఆదెబ్బకు అతను క్రిందపడి మరణించెను. అతనిని రక్షించుటకువచ్చిన 17 సం॥ భార్య భర్త చనిపోయి వుండుటనుచూచి ఒక్క కేకవేసి క్రిందపడి మరణించెను.

* * *

పాటియాలలో ఒకసాహుకారు వివాహము రోజున పీటపైకూర్చొనియుండగా ఒక తేలువధూవరులచుట్టు మూడుసార్లు తిరిగినదట. పెండ్లికొడుకు అనుమానపడి ఆపిల్లను వివాహముచేసుకొ నిరాకరించెను. పెండ్లికి వచ్చినవారిలో మరొకనికి ఆపిల్లనిచ్చి వివాహముచేసిరి.

* * *

పరుగుపందెములకు గుర్రములను, వేటకుక్కలను, మాత్రమేగాక, అమెరికాలో కప్పలను గూడ తయారుచేయుచున్నారు.

* * *

చింద్ వారా గ్రామస్థుడగు గోందు కులస్థుడగు యువకుడు ఆడదానివలె వేషము ధరించుకొని ఒక ముసలివాణ్ణి వివాహము చేసుకొని ఇరవైరోజులు కాపురంచేసి, నగలతోను, ఇంటియందలి సామానులలో కొన్నింటిని తీసుకొని పరారయ్యెను.

Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Jamin Ryot Press, Gandhi Chouk, Nellore.